# నాగుల చవితి

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



సర్వం శ్రీసాయి

# నాగుల చవితి

ఆశ్లేష , ఆరుద్ర , మూల , పూర్వాభాద్ర , పూర్వాషాడ అను ఈ ఐదు నక్షత్రములు సర్ప నక్షత్రములు. సర్పము అనగా కదిలేది , పాకేది. నాగములో *'న , అగ' ఎప్పుడూ కదులుతూ ఉండేదని అర్థం. క్షణం కూడా ఆగకుండా అతివేగంగా వెళ్ళేదాన్ని 'నాగము' అంటారు. అన్నింటికంటే వేగంగా వెళ్ళేది 'కాలము' కావున నాగమునకు మరో అర్థం కాలం. అందుకే 'కాలనాగము' లేదా 'కాలనాగు' అని అంటారు.

జ్యోతిష్యశాస్త్రానుసారం కాలసర్ప దోషం ఉన్నవారికి జీవన క్రమంలో ఎన్నో అవరోధాలు ఏర్పడుతాయి. జీవితం నిరంతరం కొనసాగే ప్రక్రియ అనగా 'నాగం'. సర్పము హృదయ భాగంతో పాకుతూ ఉంటుంది. ఈ భాగాన్ని 'ఉరా' అంటారు. కావున సర్పానికి 'ఉరగము' అని కూడ పేరు. ఉదరమున ఉన్న మనస్సు చెప్పినట్లు నడిచే వాళ్ళమైన మనమూ కూడా 'ఉరగముల' మే. సర్పం తాను నిరంతరం సాగుతూ మన జీవనక్రమంలోని వివాహం , సంతానం వంటి జీవన ఘట్టాలను అవరోధపరస్తుంది కావున కార్తీక మాసంలో నాగులను ఆరాధిస్తారు. అగ్ని దేవతగా ఉండేది. కార్తీకమాసములోనే. మన జీవనానికి కావాల్సిన ఉత్సాహం , ఉత్తేజం వంటివి తేజస్సు వలన అనగా

సూర్యుడు , అగ్ని వలన కలుగుతాయి. శ్రీహరికి శయ్య , శంకరునికి ఆభరణము కూడా సర్పమే. కావున నాగులను ఆరాధించడం వలన హరిహరులను సేవించిన ఫలం దక్కుతుంది.

కార్తికమాసమంతా ఇంట్లో నాగ ప్రతిమను ఆరాధిస్తూ , నాగస్తుతిని చేస్తే పరమాత్మ అనుగ్రహిస్తాడు. కార్తీకమాసం నెలరోజులు కాకపోయినా కనీసం కార్తీక శుద్ధ చవితినాడు నాగులను ఆరాధించాలి. చవితి అంటే నాల్గవది అనగా ధర్మార్థ కామ మోక్ష పురుషార్థాలలో నాల్గవది మోక్షం కావున ఆనాడు నాగులను ఆరాధిస్తే మోక్షము లభిస్తుంది. అంటే జీవితంలో వచ్చిన కష్టాల నుండి విముక్తులవుతాము. కావున నాగులను చవితినాడు దేవాలయాలలో , గృహములో లేదా పుట్టల వద్ద నాగ దేవతను ఆరాధించాలి.*

ప్రకృతి మానవుని మనుగడకు జీవనాధరమైనది కనుక దానిని దైవ స్వరూపంగా భావించి మన పూర్వీకులు చెట్టును , పుట్టను , రాయిని , రప్పను , కొండను , కోనను , నదిని , పర్వతాన్ని ఇలా సమస్త ప్రాణికోటిని దైవ స్వరూపంగా చూసుకొంటూ ! పూజిస్తూవస్తున్నారు. ఇదే మనభారతీయ సంస్కృతిలోని హిందువుల పండగల విశిష్టత.

నిశితంగా పరిశీలిస్తే ... అందులో భాగంగానే "నాగుపాము" ను కూడా నాగరాజుగా , నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు.

ఈ రోజున ఊరిలో ఉన్న గుళ్ళలో ఉన్న పుట్టలలో కానీ లేదా ఊరి బయట ఉన్న పాము పుట్టలో పాలు పోస్తారు. పుట్టలో పాలు పోయటమనేది భారతదేశంలో అనాదిగా వస్తున్న ఆచారం. సిటీ ప్రాంతంలో నాగుల చవితికి అంత సందడిగా కనిపించదు కానీ గ్రామీణ ప్రాంతాలలో మాత్రం ఎంతో సందడి సందడిగా కనిపిస్తుంది.

దేవాలయాల్లో రాతి విగ్రహా జంట పాముల ప్రతిమలు , రెండు పాములు మెలికలు వేసుకొని రావి , వేప చెట్ల కింద దర్శనం ఇవ్వటం మనము ఎక్కువ గమనిస్తుంటాము. చవితి నాడు సర్పాలను పూజిస్తే సర్వరోగాలు , వైవాహిక , దాంపత్య దోషాలు , గర్భదోషాలు పోయి ఆరోగ్యవంతులవుతారని భక్తులు విశ్వాసంతో పుజిస్తారు. ఎందుకంటే కుజ దోషం , కాలసర్ప దోషానికి అధిదేవత సుబ్రహ్మణ్య స్వామి కాబట్టి నాగుపాము పుట్టకు పూజ చేస్తే కళత్ర దోషాలు తొలగుతాయని శాస్త్రాలు సూచిస్తున్నాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా మన దేశంలో ఒక్కో చోట ఒక్కో విధంగా నాగులచవితిని జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల వారు దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ  జరుపుకుంటారు. కొందరు శ్రావణ శుద్ధ చతుర్థినాడు జరుపుకుంటారు.    ఇవి రైతులకు కూడా ఎంతో మేలును చేకూరుస్తాయిఈ పాములు భూమి అంతర్భాగమందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి " నీటిని" ప్రసాదించే

దేవతలుగా తలచేవారు. ఇవి పంటలను నాశనంచేసే క్రిమికీటకాదులను తింటూ , పరోక్షంగా " రైతు " కు పంటనష్టం కలగకుండా చేస్తాయట !. అలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయపడుతూ ఉంటాయి.

భారతీయ సనాతన సంప్రదాయాల్లో జంతు పూజ ఒకటి. ఈశ్వరాంశ ప్రతి ప్రాణిలోనూ వ్యాపించి ఉన్నదని ఉపనిషత్ ప్రబోధం. ప్రకృతి పరిరక్షణకు తోడ్పడే సద్భావన అది. వేదంలో నాగ పూజ కనిపించకున్నా - సంహితల్లో , బ్రాహ్మణాల్లో ఆ ప్రసక్తి వస్తుంది.

పురాణ , ఇతిహాసాల్లోని గాథల్లో సర్పాలు వివిధ సందర్భాల్లో ప్రత్యక్షమవుతాయి. ఈ రోజునే తక్షకుడు , కర్కోటకుడు , వాసుకి , శేషుడు మొదలైన 100 మంది నాగ ప్రముఖులు జన్మించారని పురాణ కథనం. భూలోకానికి క్రింద ఉన్న అతల , వితల , సుతల , తలాతల , రసాతల , మహాతల , పాతాళ లోకాలల్లో వివిధ జీవరాసులు నివసిస్తాయి. వాటిలో ఐదు రసాతల లోకాల్లో రాక్షసులు నివసిస్తారు. చివరిదైన పాతాళ లోకంలో నాగులు ఉంటాయి. నాగ ప్రముఖులందరూ అక్కడ ఉంటారు. ఈరోజున నాగులకు ఆహారం అందజేస్తే నాగదోషం సహా మొదలైన దోషాలు తొలగిపోతాయి.

కద్రువ నాగ మాత , మహావిష్ణువుకు శయ్యగా అమరిన ప్రాణి ఆదిశేషువు. సర్పం పరమశివుడి కంఠాన మనోహర ఆభరణం.

సూర్యభగవానుడి రథానికి సర్పమే పగ్గం. అదే - ఆకాశం మధ్య వెలసిన కుజగ్రహానికి కుదురు. భైరవుడి భుజంపై వేలాడే యజ్ఞోపవీతం సర్పమే. శనిదేవుడి చేతిలోని ఆయుధమూ అదే. సర్పమే మంథర పర్వతానికి కవ్వపు తాడుగా మారింది. దేవతలకు , రాక్షసులకు సముద్ర మథన సమయంలో సహాయకారిగా ఉపయోగపడింది.

దంపతులకు సంతానం కలగకపోవడానికి ప్రాచీన , ఆధునిక వైద్యశాస్త్రాలు పలు కారణాలు చెబుతాయి. సర్పదోషమే కారణమని భావించినవారు రామేశ్వరం వెళ్లి నాగప్రతిష్ఠ చేయడం రివాజు. అక్కడికి వెళ్లలేనివారు తమ గ్రామ దేవాలయప్రాంగణంలోనే సర్ప విగ్రహాల్ని ప్రతిష్ఠించే పద్ధతి ఉంది. మన ప్రాచీన దేవాలయాల చుట్టూ శిథిలమైన నాగ విగ్రహాలు ఇప్పటికీ దర్శనమిస్తుంటాయి.

వర్షకాలంలో పాములు పుట్టల్లో నుంచి బయటకు వచ్చి సంచరిస్తాయి. అందుకే శ్రావణ మాసంలో సైతం 'నాగ పంచమి' పేరుతో పండుగ చేసుకుంటారు. పుట్ట వల్ల భూమిలో తేమ పెరుగుతుంది. పంటలకు ఇది ఎంతో అవసరం. పంటలకు మూలం పాములే కాబట్టి , రైతులు వాటిని దేవతలుగా భావిస్తుంటారు. పంటలు ఏపుగా పెరిగే కాలంలో 'కార్తీక శుద్ధ చవితి'నాడు మనం 'నాగుల చవితి'ని పర్వదినంగా ఆచరిస్తున్నాం.

పాములకు ప్రాణదానం చేసిన ఆస్తీకుడి కథ భారతంలో ఉంది. ఇతడు జరత్కారువు అనే నాగజాతి స్త్రీకి జన్మిస్తాడు. జనకుడి పేరు జరత్కారుడు. చిన్నతనంలోనే సకల విద్యలూ నేర్చుకున్న ఆస్తీకుడు గొప్ప జ్ఞాని అవుతాడు !.

పరీక్షిత్తు పాముకాటు వల్ల మరణిస్తాడు. ఇందుకు ఆగ్రహించిన అతడి పుత్రుడు జనమేజయుడు సర్వ సర్ప జాతీ నాశనం కావాలని సర్పయాగం ప్రారంభిస్తాడు. ఎక్కడెక్కడి నుంచో పాములు వచ్చి యాగాగ్నిలో పడి మాడిపోతాయి. మిగిలిన సర్పాలు తమను రక్షించాలని జరత్కారువును ప్రార్థిస్తాయి. రాజును ఒప్పించి సర్పయాగం ఆపించాలని ఆమె తన కుమారుడు ఆస్తీకుణ్ని కోరుతుంది. అతడు జనమేజయుడి వద్దకు వెళ్తాడు. అతడి విద్యానైపుణ్యాన్ని చూసిన జనమేజయుడు సత్కరించడానికి సిద్ధపడతాడు.

'సర్ప హింస మంచిది కాదు. నీవు ఈ యాగం మాని , వాటిని రక్షిస్తే చాలు. అదే నాకు పెద్ద సత్కారం' అంటాడు ఆస్తీకుడు. జనమేజయుడు అందుకు అంగీకరించి , సర్పయాగాన్ని విరమిస్తాడు. నాగుల చవితినాడు ఈ కథ వింటే , నాగ దోషాల నుంచి విముక్తి కలుగుతుందని పలువురి నమ్మకం.

పంట పొలాలకు శత్రువులు ఎలుకలు , వాటిని నిర్మూలించేవి పాములు. అవి క్రమంగా కనుమరుగైతే , మానవాళి మనుగడకే ప్రమాదం. నాడు ఆస్తీకుడు వంటి విజ్ఞాని ప్రబోధం వల్ల జనమేజయుడు ప్రభావితుడయ్యాడు. అదే ఉద్భోధతో మన కర్తవ్యాన్ని గుర్తుచేస్తుంది నాగుల చవితి పండుగ ! ఈ నాగుల చవితి నాడు నాగేంద్రుని శివునికి వాసుకిగా , విష్ణువుకు ఆది శేషుడుగా తోడు ఉంటాడు కాబట్టి ఈ చవితి రోజు విశ్వాసం గల భక్తుల పూజ నైవేద్యాలను సమర్పిస్తే సర్వరోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని భారతీయుల నమ్మకం.

ఆధ్యాత్మిక యోగా పరంగా  ఈ మానవ శరీరమనే పుట్టకు తొమ్మిది రంధ్రాలు ఉంటాయి. వాటినే నవరంధ్రాలు అంటూ ఉంటారు. మానవ శరీరంలో నాడులతో నిండివున్న వెన్నెముకను *' వెన్నుపాము' అని అంటారు. అందులో కుండలినీశక్తి మూలాధారచక్రంలో "పాము" ఆకారమువలెనే వుంటుందని "యోగశాస్త్రం" చెబుతోంది. ఇది మానవ శరీరంలో నిద్రిస్తున్నట్లు నటిస్తూ ! కామ , క్రోధ , లోభ , మోహ , మద , మాత్సర్యాలనే విషాల్ని గ్రక్కుతూ  మానవునిలో 'సత్వగుణ' సంపత్తిని హరించి వేస్తూ ఉంటుందని అందుకు ' నాగుల చవితి రోజున ప్రత్యక్షంగా విషసర్ప పుట్టలను ఆరాధించి పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విషసర్పం కూడా శ్వేతత్వం పొంది , అందరి హృదయాలలో నివసించే ' శ్రీమహావిష్ణువు" నకు తెల్లని ఆదిశేషువుగా మారి శేషపాన్పుగా

మారాలని కోరికతో చేసేదే ! ఈ నాగుపాము పుట్టలో పాలు పోయుటలోగల అంతర్యమని కొంత మంది పెద్దల మాటల ద్వార తెలుస్తుంది.

## నాగులకు పాలు పోయడంలోని అంతరార్థం*

పాలు స్వచ్ఛతకు ప్రతీక. ఈ పాలను వేడి చేసి చల్లపరచి దానికి కొద్దిగా చల్లను చేరిస్తే పెరుగవుతుంది. ఆ పెరుగును చిలుకగా వచ్చిన చల్లలో నుంచి వచ్చే వెన్నను కాయగా నెయ్యి అవుతుంది. దీనిని మనం యజ్ఞంలో హవిస్సుగా ఉపయోగిస్తాం. అలాగే మన బ్రతుకనే పాలను జ్ఞానమనే వేడితో కాచి వివేకమనే చల్ల కలిపితే సుఖమనే పెరుగు తయారవుతుంది. ఈ పెరుగును ఔదార్యమనే కవ్వంతో చిలుకగా శాంతి అనే చల్ల లభిస్తుంది. ఆ చల్లను సత్యం , శివం , సుందరం అనే మూడు వేళ్ళతో కాస్త వంచి తీస్తే సమాజ సహకారం అనే వెన్న బయటకు వస్తుంది.  ఆ వెన్నకు భగవంతుని ఆరాధన అనే జ్ఞానాన్ని జోడిస్తే త్యాగము , యోగము , భోగమనే మూడు రకముల నెయ్యి ఆవిర్భవిస్తుంది. ఇదే సకల వేదాలసారం , సకల జీవనసారం అయిన పాలను జీవనమునకు ప్రతీక అయిన నాగులకు అర్పించడంలోని అంతరార్థం.

"దేవా: చక్షుషా భుంజానా: భక్తాన్ పాలయంతి" అనేది ప్రమాణ వాక్యం , అనగా దేవతలు ప్రసాదాన్ని చూపులతోనే ఆరగిస్తారని అర్థం. పాములు పాలు తాగవనే అపోహతో పాలు పోయడం మానకుండా కొద్దిగా పాలను పుట్టలో పోసి మిగిలిన పాలను నైవేద్యంగా స్వీకరించాలి.

## నాగుల చవితి మంత్రం

పాములకు చేసే ఏదైనా పూజ , నైవేద్యం నాగదేవతలకు చేరుతుందని నమ్ముతారు. అందువల్ల ఈ రోజు ప్రజలు పాములను ఆరాధిస్తారు. అనేక సర్పదేవతలు ఉన్నప్పటికీ 12 మందిని మాత్రం నాగులు చవితి పూజా సమయంలో కొలుస్తారు. అంతేకాకుండా పాముకు పాలను సమర్పిస్తుంటారు. చవితి నాడు సర్పాలను పూజిస్తే కుజ దోషం , కాలసర్ప దోషానికి ఆదిదేవుడు సుబ్రహ్మణ్య స్వామి కాబట్టి నాగుపాము పుట్టకు పూజ చేస్తే కళత్ర దోషాలు తొలుగుతాయని శాస్త్రాలు సూచిస్తున్నాయి.

అనంత

వాసుకి

శేష

పద్మ

కంబాల

కర్కోటకం

ఆశ్వతార

ధృతరాష్ట్ర

శంఖపాల

కలియా

తక్షక

పింగళ

ఈ ప్రపంచంలో పాములు, ఆకాశం , స్వర్గం , సూర్యకిరణాలు , సరస్సులు , బావులు చెరువులు నివసిస్తున్నాయి. ఈ రోజు ఈ సర్పాలను పూజించి ఆశీర్వాదాలు పొందుతారు.

పాము పుట్టలో పాలు పోసేటప్పుడు ఇలా చేప్పాలి మరియు పిల్లలు చేత చెప్పించాలి .

నడుము తొక్కితే నావాడు అనుకో
పడగ తొక్కితే పగవాడు కాదు అనుకో
తోక తొక్కితే తోటి వాడు అనుకో
నా కంట నువ్వుపడకు నీకంట నేను పడకుండా చూడు తండ్రీ అని చెప్పాలి.

ప్రకృతిని పూజిచటం మన భారతీయుల సంస్కృతి. మనం విషసర్పమును కూడా పూజించి మన శత్రువును కూడా ఆదరిస్తాము.

అని అర్ధము. పిల్లల చేత ఇవి చెప్పించటం ఎందుకంటే వారికి మంచి అలవాట్లు నేర్పించటము ముఖ్యవుద్దేశము.

మనలను ఇబ్బంది పెట్టినవారిని , కష్టపెట్టేవారిని క్షమించాలి అని తెలుపుట ఇలాంటివి నేర్పుట ఉద్దేశము. నాగుల చవితిరోజు పుట్టలో పాలుపోసిన తరువాత. బియ్యం , రవ్వ లేదా పిండిని చుట్టూ జల్లుతారు ఎందుకంటే మన చుట్టూ వుండే చిన్న చిన్న జీవులకు ఆహారంను పెట్టటం అన్నమాట. ఉదాహరణకు చీమలకు ఆహారంగా పెడుతున్నాం. పుట్ట నుండి మట్టి తీసుకొని ఆ మన్నును చేవులకు పెడతారు. ఎందుకంటే చెవికి సంభందించిన ఇబ్బందులు రాకూడదని.

## నిత్య పూజా స్తోత్రం......

### శ్రీ నాగదేవత అష్టోత్తర శతనామావళి........

### నాగ చతుర్థి, నాగ పంచమి సందర్భంగా.......

ఓం అనంతాయ నమ:

ఓం ఆదిశేషాయ నమ:

ఓం అగదాయ నమ:

ఓం అఖిలోర్వీచరాయ నమ:

ఓం అమితవిక్రమాయ నమ:

ఓం అనిమిషార్చితాయ నమ:

ఓం అదివంధ్యానివృత్తయే నమ:

ఓం అశేషఫణామణ్డలమణ్డితాయ నమ:

ఓం అప్రతహతానుగ్రహదాయినే నమ:

ఓం అమితాచారాయ నమ:

ఓం అఖండైశ్వర్యసంపన్నాయ నమ:

ఓం అమరాధిపస్తుత్యాయ నమ:

ఓం అఘోరరూపాయ నమ:

ఓం వ్యాళవ్యాయ నమ:

ఓం వాసుకయే నమ:

ఓం వరప్రదాయకాయ నమ:

ఓం వనచరాయ నమ:

ఓం వంశవర్ధనాయ నమ:

ఓం వాసుదేవశయనాయ నమ:

ఓం వటవృక్షాశ్రితాయ నమ:

ఓం విపవేషధారిణేన నమ:

ఓం వినాయకోదరబద్ధాయ నమ:

ఓం విష్ణుప్రియాయ నమ:

ఓం వేదస్తుత్యాయ నమ:

ఓం విహితధర్మాయ నమ:

ఓం విషధరాయ నమ:

ఓం శేషాయ నమ:

ఓం శత్రుసూదనాయ నమ:

ఓం శంకరాభరణాయ నమ:

ఓం శంఖపాలాయ నమ:

ఓం శ్యామవర్ణాయ నమ:

ఓం శంభుప్రియాయ నమ:

ఓం షడాననాయ నమ:

ఓం పంచశిరసే నమ:

ఓం పాపనాశనాయ నమ:

ఓం ప్రమదాయ నమ:

ఓం ప్రచండాయ నమ:

ఓం భక్తివశ్యాయ నమ:

ఓం భక్తిరక్షకాయ నమ:

ఓం బ హుశిరసే నమ:

ఓం భాగ్యవర్ధనాయ నమ:

ఓం భవభీతిహరాయ నమ:

ఓం తక్షకాయ నమ:

ఓం త్వరితగమనాయ నమ:

ఓం తమొరూపాయ నమ:

ఓం దర్వీకరాయ నమ:

ఓం ధరిణీధరాయ నమ:

ఓం కశ్యపాత్యజాయ నమ:

ఓం కాలరూపాయ నమ:

ఓం యుగాదిపాయ నమ:

ఓం యుగంధరాయ నమ:

ఓం యుక్తాయుక్తాయ నమ:

ఓం యుగ్మశిరసే నమ:

ఓం రశ్మివంతాయ నమ:

ఓం రమ్యగాత్రాయ నమ:

ఓం కేశవప్రియాయ న:

ఓం విశ్వంభరభరాయ నమ:

ఓం ఆదిత్యమర్ధనాయ నమ:

ఓం సర్వపూజ్యాయ నమ:

ఓం సర్వాధారాయ నమ:

ఓం నిరాశాయ నమ:

ఓం నిరంజనాయ నమ:

ఓం ఐరావతాయ నమ:

ఓం శరణ్యాయ నమ:

ఓం సర్వదాయకాయ నమ:

ఓం ధనంజయాయ నమ:

ఓం లోకత్రయాధీశాయ నమ:

ఓం శివాయ నమ:

ఓం వేద వేద్యాయ నమ:

ఓం పూర్ణాయ నమ:

ఓం పుణ్యాయ నమ:

ఓం పుణ్యకీర్తియే నమ:

ఓం పరేశాయ నమ:

ఓం పారగాయ నమ:

ఓం నిష్కళాయ నమ:

ఓం వరప్రదాయ నమ:

ఓం కర్కోటకాయ నమ:

ఓం శ్రేష్ఠాయ నమ:

ఓం శాంతాయ నమ:

ఓం దాంతాయ నమ:

ఓం జితక్రోధాయ నమః

ఓం జీవాయ నమః

ఓం జయదాయ నమః

ఓం జవప్రియాయ నమః

ఓం విశ్వరూపాయ నమః

ఓం విధిస్తుతాయ నమః

ఓం విధీంద్రశివసంస్తుత్యాయ నమః

ఓం శ్రేయఃప్రదాయ నమః

ఓం ప్రాణదాయ నమః

ఓం అవ్యక్తాయ నమః

ఓం వ్యక్తరూపాయ నమః

ఓం తమోహరాయ నమః

ఓం యోగీశాయ నమః

ఓం కళ్యాణాయ నమః

ఓం బాలాయ నమః

ఓం బ్రహ్మచారిణే నమః

ఓం వటురూపాయ నమః

ఓం రక్తాంగాయ నమః

ఓం శంకరానందకరాయ నమః

ఓం విష్ణుతల్పాయ నమః:

ఓం గుప్తాయ నమః:

ఓం గుప్తతరాయ నమః:

ఓం రక్తవస్త్రాయ నమః:

ఓం రక్తభూషాయ నమః:

ఓం కద్రువాసంభూతాయ నమః:

ఓం ఆధారవీధిపధికాయ నమః:

ఓం సుషుమ్నాద్వారమధ్యగాయ నమః:

ఓం ఫణిరత్నవిభూషణాయ నమః:

ఓం నాగేంద్రాయ నమః:

సర్పసూక్తం నాగుల చవితి రోజున పారాయణం చేయడం ద్వారా శుభ స్థితులు పొందుతారు.

సర్పసూక్తం:-

బ్రహ్మలోకేషు యేసర్పాః శేషనాగ పురోగమాః
నమోస్తు తేభ్యః సర్వేభ్యః సుప్రీతాః మమ సర్వదాః

ఇంద్రలోకేషు యేసర్పాః వాసుకీ ప్రముఖాదయః
నమోస్తు తేభ్యః సర్వేభ్యః సుప్రీతాః మమ సర్వదాః

కౌద్ర వేయాశ్చ యేసర్వాః మాతృభక్తి పరాయణాః

నమోస్తు తేభ్యః సర్వేభ్యః సుప్రీతాః మమ సర్వదాః

ఇంద్రలోకేషు యేసర్వాః తక్షకా ప్రముఖాదయః

నమోస్తు తేభ్యః సర్వేభ్యః సుప్రీతాః మమ సర్వదాః

సత్యలోకేషు యేసర్వాః వాసుకి నా సురక్షితాః

నమోస్తు తేభ్యః సర్వేభ్యః సుప్రీతాః మమ సర్వదాః

మలయేచైవ యేసర్వాః కర్కోటక ప్రముఖాదయః

నమోస్తు తేభ్యః సర్వేభ్యః సుప్రీతాః మమ సర్వదాః

పృథివ్యాం చైవ యేసర్వాః యే సాకేత నివాసినః

నమోస్తు తేభ్యః సర్వేభ్యః సుప్రీతాః మమ సర్వదాః

గ్రామే యదివారణ్యే యేసర్వాః ప్రచరన్తిచ

నమోస్తు తేభ్యః సర్వేభ్యః సుప్రీతాః మమ సర్వదాః

సముద్ర తీరే యేసర్వాః యే సర్వా జలవాసినః

నమోస్తు తేభ్యః సర్వేభ్యః సుప్రీతాః మమ సర్వదాః

రసాతలేషు యేసర్వాః అనంతాది మహాబలాః

నమోస్తు తేభ్యః సర్వేభ్యః సుప్రీతాః మమ సర్వదాః

సర్పాలు పితృ దేవతలకు సంకేతం.

వారి అనుగ్రహం ఉంటే ఏ ఇబ్బందులు కలుగవు, జీవితంలో ఉన్నతి కలుగుతుంది.

నాగుల చవితి సందర్భంగా అపురూపమైన సర్ప గాయత్రి.......

ఓం మహా సర్పాయ విద్మహే

బహు రక్షాయ ధీమహి

తన్నో పితృ ప్రచోదయాత్ ||

**యే మనుష్యః మాం ఆశ్రతః!**

**తాస్ సర్వేస్యః కర్మ వినాశనః లభై!!**